## గురుకుల ఇంటర్ ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

### గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ

**మేడ్చల్, డిసెంబర్ 21. ప్రభాతవార్త :**

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయల్లో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్‌లోని కిష్టాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ ఓ ప్రకటనలో కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు జనవరి 15వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. 31.08.2024 వ తేదీ వరకు 17 సంవత్సరాలు మించని వారు, ఎస్సీ, ఎస్సీ కన్వర్‌టెడ్ క్రిష్టియన్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఎక్కువగా ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి మొదట స్థాయి స్క్రీనింగ్ టెస్ట్‌ను 04.02.2014న ఉదయం 10 గుంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, సెకండ్ లెవల్ స్క్రీనింగ్ టెస్ట్ ఎంపిసి, బిపిసి వారికి మాత్రమే 25.02.2024న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ అవకశాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## అయ్యప్పస్వాములకు అన్నదానం



**కొత్తూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలోని వీరాంజనేయస్వామి మందిరంలో దాసరి నరసింహ్మా గురుస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అయ్యప్ప స్వాముల నిత్యాన్న దాన కార్యక్రమంలో గురువారం ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్ 41రోజు దీక్ష మండలంతో ఉన్న అయ్యప ్ప స్వాములకు అన్నదానం చేశారు. అనంతరం అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.... అయ్యప్ప స్వాములు 41రోజు దీక్ష మండలిలో భాగంగా నేను ఈరోజు స్వాములకు బిక్ష చేయించడం జరిగింది. అయ్యప్ప స్వాములకు అన్నదానం(బిక్ష)చేయడం అనేది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. దాసరి శ్రీనుస్వామి, పి.వెంకటేశస్వామి, చిన్నారెడ్డిస్వామి, కనకరెడ్డి స్వామి, దశరథ్‌స్వామి, నాగభూషణంస్వామి, మేకల రాఘవేందర్‌యాదవ్‌స్వామి, చంద్రభూషణ స్వామి, లింగా రం సురేష్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, అయ్యప్ప స్వాములు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

## కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి విద్యార్థులకు సూచన

**తాండూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదువుతు ఉన్నతంగా ఎదగాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆకాంక్షించారు. తాండూరు పట్టణంలోని అక్షర స్కూల్ విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపికయ్యారు. జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులను వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడు చదువుతో కుస్తీపడకుండా వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా అభినందనీయమని కొనియాడారు. జాతీయ స్థాయి పోటీలో కూడా విద్యార్థులు రాణించాలని ఎస్పీ ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణగౌడ్, యునూస్, శ్రీకాంత్, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో నిరహించిన కౌన్సిల్ సమావేశం

**మేడ్చల్, డిసెంబర్ 21. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయమై మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ దీపికా నర్సింహరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాదారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా సమావేశంలో 23 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం 21 పనుల అజెండ అంశాలను చర్చించి రూ 56.40 లక్షల పలు అభివృద్ధి పనులను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, 18 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. సవేశాన్ని బైకాట్ చేసిన కౌన్సిల ర్ దేవమున్సిపాలిటిలోని 3వ వార్డులో ప్రధాన సమస్యల పరిష్కారినికి, మౌళిక వసతుల ఏర్పాటుకు నిధులను కేటాయించాలని కోరిన కౌన్సిల్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడంతో ఆ వార్డు కౌన్సిలర్ జాకట దేవ సమావేశాన్ని బైకాట్ చేసి వెళ్లిపోయాడు. తన వార్డు అభివృద్ధి కొరకు నిధులు కావాల ని కోరితే స్పందన లేకపోవడంతో అసంతృప్తితో సమావేశాన్ని బైకాట్ చేసి వచ్చానని ఈ సందర్భంగా దేవ తెలిపాడు.

## భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి

**చేవెళ్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 98 సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. ఈ నెల 26వ తేదిన ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులకు, గ్రామ కార్యదర్శులు, జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా పార్టీ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా గ్రామ గ్రామాన నూతన గ్రామ శాఖలు ఏర్పాటు చేస్తామని నూతన గ్రామ కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎం. ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.సుధాకర్‌గౌడ్, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి డి. శివయ్య, బికేఎంయూ జిల్లా అద్యక్షులు జే.అంజయ్య, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్, డాక్టర్ శౌరీలు, మం డల మహిళా సమాఖ్య అద్యక్షురాలు వడ్ల మంజుల, విజయ మ్మ, అంజిరెడ్డి కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో.. అభివృద్ధికి తొలి అడుగులు

- కొడంగల్‌లో పర్యటించిన సీడీఎంఏ అధికారి హరిచందన
- ప్రభుత్వ స్థలాలపై ఆరా-ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల పరిశీలన
- మినీ,ఇండోర్ స్టేడియంల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- అభివృద్ధి పనులకు ప్రణాళికలు సత్వరమే సిద్ధం చేయాలి
- అధికారులకు హరిచందన ఆదేశాలు

**కొడంగల్,డిసెంబర్ 21ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిత్య వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి పనుల శ్రీకారానికి తొలి అడుగులు పడనున్నాయి.కమీషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) అధికారి హరిచందన గురువారం కొడంగల్‌లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. హైద్రాబాద్ నుంచి నేరుగా కొడంగల్‌కు చేరుకున్న అధికారిణి పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహానికి చేరుకొని అభివృద్ధి పనులపై మున్సిపల్,రెవెన్యూ అధికారులతో చర్చించారు. ప్రభుత్వ భూములపై రెవెన్యూ సర్వే అధికారులతో ఆరా తీశారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ,మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ జిల్లా ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలో సిటిజన్ క్లబ్ స్థలాన్ని పరిశీలించి చిన్నారుల పార్కు ఏర్పాటుకు పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అక్కడి నుంచి నూతనంగా నిర్మాస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని తాండూర్ రోడ్డులోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిరా ్మణ పనులను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సాధ్ యసాధ్యాలను పరిశీలించి అవసరమైతే అదే స్థలంలో మినీ ఇండోర్ స్టేడియంల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణంలోని జాతీయ రహదారిపై గల అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో రోడ్డు వెడల్పు పనులకకు సంబంధించి అధికారులతో చర్చించారు.అక్కడి నుంచి లాహోటీ కాలనీలోని పార్కులు,నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో అన్ని రకాల మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అక్కడ గల ఖాళీ స్థలంలో అందరికి ఉపయోగపడేలా సుందరీకరణతో పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం పట్టణ శివారులోని సిద్దనొంపు సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి పక్కనే ఉన్న మిషన్ భగీరథ ప్రధాన సంప్‌హౌస్ పరిశీలించారు. పట్టణవాసులకు అందిస్తున్న మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు సంభందించి ఆరా తీశారు.అలాగే మున్సిపల్ పరిధిలోని బూల్కాపూర్,ఐనాన్‌పల్లి గ్రామాలను సందర్శించి సమస్యలపై వాకబు చేశారు.అనంతరం అక్కడి నుంచి పట్టణ శివారులోని పెద్దచెర్వు కట్టను పరిశీలించారు.చెర్వు ఆయకట్టు వివరాలను తెలుసుకొని చెర్వుకట్టకు పగుళ్ళు రావడంతో మరమ్మత్తుకు సంభందించి మంజూరైన నిధుల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకొని చెర్వుకట్ట సుందరీకరణతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణానికి సంభందించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి సంతబజారులో మౌలిక వసతుల కల్పనకు సంభందించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదివరకు టెండర్‌లు పూరై కొనసాగుతున్న కొన్ని పనులకు సంభందించి రిడిజైన్‌తో నూతనంగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే టెండర్‌లు కాని మరికొన్ని పనులకు రీటెండర్‌లతో పనులు త ్వరితగతిన జరిగేలా చర్య లు తీసుకోవాలన్నారు. అభివృద్ధిలో కొడంగల్ రోల్‌మాడ ల్‌గా తీర్చిదిద్దేలా అధికారులు ప్రతే ్యక దృష్టిసారిం చాలని ఆదేశించారు.కాగా తెలంగాణా,కర్నాటక రాష్ట్రాల సరిహదు ్దలోని కొడంగల్ ఇదివరకు విసిరేసిన విస్తార్‌లా ఉండగా ప్రస్తుతం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి ప్రాతినిత్యం వహిస్తుండడంతో అభివృద్ధిలో పరుగులు పెట్టే అవకాశాలు కానవస్తున్నాయి.అందులో భాగంగా సీడీఎంఏ అధికారి కొడంగల్‌లో సుడిగాలి పర్యటనతో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు చేపట్టాల్సిన పనులకు సంభందించి జిల్లా అధికారులతో ప్రత్యేకంగా భేటి కావడం విశేషం.



కొడంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలిస్తున్న సీడీఎంఏ అధికారిణి హరిచందన

### గంజాయి,మత్తు పదార్థాలు సరఫరా కాకుండా

# గట్టి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు సూచనలు**

**వికారాబాద్,డిసెంబరు 21, ప్రభాతవార్త;** యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరా జరగకుండా సంబంధిత అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్ ప్రాంతాలలో గంజాయి సంస్కృతి కనిపిస్తుందని, దీనికి యువత అలవాటు పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దీనిని మొగ్గలోనే తుంచేయాలని అన్నారు. మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు.మత్తు పదార్థాలకు ముఖ్యంగా స్కూల్, కాలేజీ విద్యార్థులు ఆకర్షితులయ్యే అవకాశం ఉన్నందున విద్యా సంస్థలలో డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు దీనిపట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతినెల జిల్లా స్థాయిలో కూడా సమావేశం నిర్వహించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలియజేశారు విద్యా సంస్థలతో పాటు మహిళా సంఘాలు,లోకల్ బాడీలలో కూడా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించాలన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ. రైతులు తమ పంట పొలాల్లో గంజాయి మొక్కలు పెంచకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు.గంజాయి పెంచే రైతులకు ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు అందవని తెలియపరచాలని సూచించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు రాకుండా నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడే అవకాశం ఉన్నందున అన్ని పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 25, డ్రగ్స్ కేసులు నమోదేసి 128, మందిపై చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా నిర్వహించే ఈవెంట్లలో మాదకద్రవ్యాలు వినియోగించరాదని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ ను అరికట్టేందుకు పోలీసు,రెవె న్యూ ఫారెస్టు ఎక్సైజ్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పని చేసి ఎలాంటి సమాచారం అందిన వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలన్నారు,ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజ్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, అగ్రికల్చర్, రెవెన్యూ, సంక్షేమ శాఖల సహాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు,



మినీ కాన్ఫరెన్స్ హాలులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసిన టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు, నూతన కార్యవర్గం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఉద్యోగుల జెఏసి చైర్మన్, జిల్లా టిఎన్‌జిఓస్ నూతన అధ్యక్షులు బి.రవిప్రకాశ్‌తో పాటు జిల్లా నూతన కార్యవర్గం వారు జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగ కలిసి అభినందనలు పొందారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టిఎన్‌జిఓస్) జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ పదాది కారులు, సభ్యులు మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ కమిటీ 2023-2026వరకు పదవీకాలం ఉంటుందన్నారు. ఇటీవలనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ నూతన అధ్యక్షులు బి.రవిప్రకాశ్‌తో పాటు జిల్లా కమిటీకి ఎన్నుకోబడిన వారితో కార్యవర్గం వారు కలిసి కలెక్టర్‌కు పరిచయం చేసుకున్నారు. ఇటీవలనే జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓల నూతన కమిటీని ఎన్నుకున్న సంగతి తెలిసిందే. అయితే మర్యాదపూర్వకంగ కలెక్టర్ గౌతమ్‌ను జిల్లా నూతన కమిటీ వారు కలిసినట్లు ఆ కమిటీ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ వివరించారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి బి.భరత్ కుమార్, కోశాధికారి ఈఎస్ఎస్ గిరికాంత్, ఉపాధ్యక్షులు ఎస్.హరి, వి.శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు పి.శ్రీచంద్, డి.రజిని, కె.పారిజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సురేశ్, కార్యనిర్వాహక సభ్యులు ఎన్.అనిల్‌కుమార్, కె. కార్తిక్, డి.అన్నపూర్ణ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్‌దాస్, మినిస్టీరియల్ ఫోరమ్ సభ్యులు అక్షయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ గౌతమ్‌కు అభినందనలు తెలుపుతున్న టిఎన్‌జిఓస్ నూతన అధ్యక్షులు రవిప్రకాశ్, నూతన కార్యవర్గం

# అభివృద్ధి పనులను రద్దు చేయొద్దు

- గత ప్రభుత్వం ఈ ఏడాదిలో రూ.441.70కోట్లు విడుదల
- కొన్ని పనులు ప్రారంభించాం, కొన్ని టెండర్ అయ్యాయి, కొన్ని ప్రొసిడింగ్‌లు వచ్చాయి

**మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి గత ప్రభుత్వం ఈ ఏడాదిలో వచ్చిన అభివృద్ధి పనులను రద్దు చేయకూదని మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఈ ఎడాదిలో అభివృద్ధి పనులకు సుమారు రూ.441.70 కోట్లు విడుదల చేసిందని అందులో కొన్ని పనులు ప్రారంభమయ్యాయని, కొన్ని పనులు టెండర్ పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, కొన్ని పనులకు ప్రొసిడింగ్‌లు వచ్చి టెండర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కొత్తగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే వాటిని ఆపాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. డిఎంఎఫ్‌టి, సిడిపి, ఎస్‌డిఎఫ్, సిఆర్‌ఆర్, టియూఎఫ్ఐడిసి, టిఎస్ఐఐసి, ఆర్ ఆండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఎంఎ ఆండ్ యూడి, హెచ్ఎండిఏల నుండి మొత్తం రూ. 441.70 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. కాగా అందులో వివిధ కుల సంఘాల భవనాలు, రోడ్ల వెడెల్పు, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు అభివృద్ధి ( మిని ట్యాంక్ బండ్) , ఇబ్రహీంపట్నం ఖానాపూర్ వద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, బ్రిడ్జిలకు నిధులు విడుదలయ్యాయని వివరించారు. ఈ అభివృద్ధి పనులను రద్దు చేయకుండ యాథావిదిగా పనులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వం అభివృద్ధి పనులకు విడుదల చేసిన నిధుల వివరాలను వెల్లడిస్తున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి**

రైతులు పంట పెట్టుబడి కోసం ఎదిరి చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే రైతు బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సాయం సమయానికి ఇచ్చి అదేవిదంగా రైతులకు మద్ధతు ధర ఇచ్చి కొనుగోలు చేసేదని గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొప్పలు చేప్పి ఇప్పటి దాక రైతులకు పూర్తి స్థాయిలో రైతు బంధు నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సత్తు వెంకటరమణారెడ్డి, జెర్కొని రాజు, నిట్టు జగదీష్, కనుగుల మహేష్ తదితరులున్నారు.



వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా అభివృద్ధికి చేయూతగ ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కార్యదర్శి, గ్రామస్థులు

## గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం

### మూడుచింతలపల్లి,నాగిశెట్టిపల్లిల్లో జరిగిన వైనం

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**శామీర్‌పేట, డిసెంబరు 21, ప్రభాతవార్త**

మన సంకల్పం అభివృద్ది చెందిన భారత్ అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించటానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గ్రామాల్లో సంబంధిత అధికారులు నిర్వహిస్తున్నారు. దేశాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు అందరు బాధ్యతాయుతంగ వ్యవరిస్తామని ప్రతిజ్ఞలు చేశారు. గురువారం మండల కేంద్రమైన మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముందుగా మూడు చింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి సభ్యులు పి.నాగరాజు, ఎంపిఓ సునిత, ఎంఎఓ క్రిష్ణవేణి, ఉపసర్పంచు వెంకటరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, పలువురు బ్యాంకర్స్ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల వారు, పలువురు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగ నాగిశెట్టిపల్లి గ్రామంలోనూ గ్రామ సర్పంచు కృపాక్‌రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథం నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వినియోగం గురించి వీడియో చిత్రం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. మూడుచింతలపల్లి, నాగిశెట్టిపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు నిర్వహించటం జరిగింది. దీనిలో ప్రధానంగ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న వాటిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో అమలు జరుగుతున్న వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్రం పేదలకు అట్టడుగు వర్గాలకు చేయూత, రైతు సంక్షేమానికి భరోసా, నారీ శక్తికి నూతన ఉత్తేజం, భారత దేశ అమృత తరానికి సాధికారత, భారత మధ్య తరగతి ప్రజల జీవనం సరళం, అందరికి అందుబాటులో తక్కువ ధరలకు ఆరోగ్యసంరక్షణ, దేశానికి తొలి ప్రాధాన్యత విదేశాంగ విధానం, జాతీయ భద్రత, భారత్ ప్రపంచ ఆర్థిక చోదక శక్తి, సులభతర వాణిజ్యం, వేగంగ విస్తృతంగ మౌళిక సదుపాయాలు, భారత సాంకేతిక యుగం, ఈ శాన్యం వృద్ధి-చోధక శక్తి, వారసత్వం, వికాసం, పర్యావరణం, సుస్థిరత కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, విధానాలను, అభివృద్దిని ప్రజలకు భారత్ సంకల్ప యాత్ర రథం ద్వార అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి సభ్యులు పి.నాగరాజు, ఎంపిఓ సునిత, ఎంఎఓ క్రిష్ణవేణి, ఉపసర్పంచు వెంకటరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, పలువురు బ్యాంకర్స్ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల వారు, పలువురు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగ నాగిశెట్టిపల్లి గ్రామంలో జరిగిన భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొని దేశాభివృద్ధికి దోహద పడుతామని ప్రతజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధికి చేయూత నివ్వాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు.

